



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిఆర్ఒ గంగాధర్‌గౌడ్

నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

6లో..

మోడీ పాలనలో దళితులకు, మైనార్టీలకు

రక్షణ కరువు

- కార్పొరేట్, మతోన్మాద విధానాలను ఎండగడతాం
- రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్న బిజెపి
- అంబేద్కర్ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతాం
- ప్రచారభేరి ప్రారంభంలో సిపిఎం, సిపిఐ నాయకులు



కడప నగరంలో ప్రచారభేరిలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశంలోని మోడీ పాలనలో దళితులకు, మైనార్టీలకు రక్షణ కరువైందని సిపిఎం, సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం క్రమబద్ధతిలో విధ్వంసం పాల్పడుతూ, రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తూ కార్పొరేట్ దేశంగా, హిందు మత రాజ్యాంగా విధానాలు చొప్పిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో సాగనంపే వరకు అవిశ్రాంతంగా పోరాటాలను, ప్రచారాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రచార భేరిని సిపిఎం నాయకులు బి నారాయణ, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు, జిల్లా కార్యదర్శి చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ పాలన అదానీ డొల్ల కంపెనీలపై హెడెన్‌బర్గ్ నివేదికలో బహిర్గతమైందని చెప్పారు. 16 ప్రతిపక్ష పార్టీలు ఆదాని అవకతవకలపై దర్యాప్తు చేయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా తిరస్కరిస్తోందని వాపోయారు. రూ.12 లక్షల కోట్ల కుంభకోణం వెలుగు చూసినప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా కుంటిసాకులతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదానీని కాపాడుతూ మరో వైపు ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపుతో స్వతంత్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోందని పేర్కొన్నారు. తనకు అనుకూలంగా ఉన్న పార్టీలను, వ్యక్తులను కాపాడుతూ తన విధానాలను ప్రశ్నించే ప్రత్యర్థి పార్టీల నాయకులను ఇరికించే ఎ కేంద్ర ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోందని చెప్పారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఒక వైపు దేశ సంపదలను కార్పొరేట్లకు దోచిపెడుతూ మరోవైపు మతోన్మాద అజెండా అమలుకు ప్రయత్నిస్తు, సామాన్య ప్రజల నిత్యావసర ధరలు, నిరుద్యోగం, పేదరికం లాంటి సమస్యలను విస్మరిస్తున్నదన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని సంవత్సరానికి రూ.2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామనే హామీని అమలు పరచడానికి కనీస మొత్తంలో నిధులు కేటాయించక పోవడం విచారకమని వాపోయారు. గ్రామీణ పేదలకు ఉపయోగపడే ఉపాధిహామీ పథకానికి నిధుల్లోనూ కోతపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ ఆస్తులను కార్పోరేట్లకు కట్టబెడుతూ, జిబిపిలో 28శాతం మేర అప్పుల్లో ముంచి మరో వైపు ప్రభుత్వ ఆస్తులను తెగనమ్మి దేశాన్ని దివాళా తీస్తున్నారని చెప్పారు. ఇలాంటి తరుణంలో దేశాన్ని కాపాడుకోవడానికి లౌకిక, ప్రజాతంత్ర వ్యవస్థలను పరిరక్షించుకోవడానికి లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టడానికి సంసిద్ధం కావాల్సిన అవసరమెంతనా ఉందన్నారు. లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ప్రయాణించడం ద్వారా మతోన్మాద,, కార్పోరేట్ అనుకూల బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ద్వారా దేశాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి విభజన చట్టంలోని హామీలను అమలు చేయనప్పటికీ , ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, పోలవరానికి తగిన నిధులు కేటాయించకపోయినా, రైల్వే జోన్స్ కేటాయింపులలో వివక్షత చూపుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు రామమోహన్, వెంకటశివ, నాయకులు పి.కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, బషిరున్నిషా, విజయలక్ష్మి, కే.సి.బాదుల్లా, గంగా సురేష్ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి, సావంత్ సుధాకర్, బందెల ఓబయ్య, మునయ్య, దస్తగిరి, లింగన్న, మల్లికార్జున, మైనుద్దీన్, నారాయణ భాగ్యలక్ష్మి, పద్మ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శివ, తేజ, అరుణ్ సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, నాయకులు దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేసు

కాటేసిన కరెంట్ తీగ

- నలుగురు మృత్యువాత
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- అన్నమయ్య జిల్లా పిటిఎంలో ఘోరం
- షామియానాకు విద్యుత్ తీగలు తగలడంతో ఘటన
- గృహ ప్రవేశం ఇంట అలముకున్న విషాదం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి



మృతిచెందిన లక్ష్మమ్మ, విజయ్ ప్రశాంత్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం (పిటిఎం)లో ఘోరం జరిగింది. విద్యుత్ తీగలు యమపాశాలై నలుగురిని బలితీసుకుంది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో వారి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. .పిటిఎం మండలంలోని కానుగమాకులపల్లెలో శుక్రవారం గృహప్రవేశం జరుగుతున్న ఇంటి ముందు వేసిన షామియానాకు ఒక్కసారిగా గాలి రావడంతో విద్యుత్ తీగలు తాకడంతో కరెంటు తీగలు తగలడంతో సంఘటనా స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి తరలించారన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరొకరు మృతి చెందారు. మరి కొంతమందికి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారందరూ ఒకే కుటుంబానికి చెందిన బంధువులుగా గుర్తించారు. బి.కొత్తకోట మండలం కొత్తపల్లికు చెందిన లక్ష్మమ్మ(70), శాంతమ్మ(48), విజయ్ ప్రశాంత్(25), వడిగలవారిపల్లెకు చెందిన లక్ష్మణ్(53) మృతి చెందారు. విద్యుత్ షాక్‌కు గురైన సుబ్బమ్మ(75),



మృతిచెందిన శాంతికుమారి, లక్ష్మణ్ (ఫైల్‌ఫోటో)

సునీతా (40), సుధాకర్ (48) పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి తిరుపతికి తరలించారు. గృహప్రవేశం వేళ కరెంటు తీగల రూపంలో మృతువు నలుగురిని కబలించడంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. కానుగమాకులపల్లిలో రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలాన్ని మదనపల్లి డిఎస్‌పి కె.కేశప్ప పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పిటిఎం పోలీసులు తెలిపారు. మృతులకు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.



ఆస్పత్రిలో మృతదేహాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఎం

మదనపల్లె అర్బన్ : విద్యుత్ షాక్‌లో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాలను జిల్లా ఆస్పత్రిలో పరామర్శించారు. హడావిడిగా పోస్ట్‌మార్టం నిర్వహించడం, అధికారులు చేసిన హడావిడి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ సంఘటనపై సమగ్రమైన విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. మృతులు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన వారందరిఇ మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు టి.హరేంద్రనాథ్ శర్మ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు నరహరి సాయం

పిటిఎం మండలంలోని కానుగమాకులపల్లిలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మమ్మ, విజయ్‌ప్రశాంత్ అంత్యక్రియలకు రాజంపేట పార్ల మెంట్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గంటా నరహరి రూ.25 వేలు సాయమందించారు. ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. వక్షిబుతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



లక్ష్మమ్మ, విజయ్ కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న టిడిపి నాయకులు గంటా నరహరి

అర్బన్ హెల్త్ సెంటర్‌లో ర్యాలీ

కడప అర్బన్ : ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యమేళాలో భాగంగా శుక్రవారం రవీంద్రనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వారు ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. అందరికి ఆరోగ్యమే-మహాభాగ్యం అనే నినాదాలతో గాంధీ బొమ్మ, చెన్నూరు బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్‌వల్లి, డాక్టర్ ఉమా మల్లేశ్వరకుమార్, డాక్టర్ మల్వేరి, డాక్టర్ శశిభూషణం, డాక్టర్ వెంకటచంద్రారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పారామాన్ని పరిశీలించిన సిఇఒ

కడప అర్బన్ : నగరంలోని శిల్పారామాన్ని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.శ్యామ్ సుందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదాన్ని మరింత పెంచాలని చెప్పారు. విద్యుత్ పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. చేతి వృత్తులవారికి స్టాల్స్‌ను 2 నెలలు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిష్పక్షపాతంగా భూములు పంచాలి

బ్రహ్మంగారి మఠం : 2007 అసైన్డ్ మెంట్ కమిటీ నిష్పక్షపాతంగా భూములు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ పేర్కొన్నారు. ఈనెల 17న బద్వేల్ ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను సుందరయ్య భవన్‌లో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 ఏళ్లుగా పేదలకు భూములు చూపకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. 1700 ఎకరాలు సర్వే చేసి చూపడానికి 16 ఏళ్లు అవసరమా అని ప్రశ్నించారు. భూములు సర్వే చేసి చూపించేవరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గురయ్య, అజయ్, రవి, చిన్నప్ప పాల్గొన్నారు.

25 నుంచి వైవీయూ పీజీ సెమిస్టర్ పరీక్షలు

కడప అర్బన్ : వైవీయూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నిర్వహణాధికారి ఎన్.ఈశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పిజి కళాశాలలకు ఇదే ప్రణాళిక వర్తిసుందని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో తగిన ఏర్పాటు చేశామని తెలిపారు.

ట్రోఫీ నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

కందుల శివానందరెడ్డి జ్ఞాపకార్థం కెఎస్ఎన్ఆర్ ట్రోఫిని నిర్వహించడం అభినందనీయమని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివానందరెడ్డికి క్రీడలు అంటే ఎంతో ఆసక్తి అని తెలిపారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారిని అభినందించారు. అనంతరం శాప్ చైర్మన్‌ను సన్మానించారు. కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్‌మోహన్‌రెడ్డి, కరస్పాం డెంట్ రాజేశ్వరమ్మ, ఎండి డాక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్. ఎస్.మూర్తి, కెఎల్ఎం మహిళ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్, పీడీ నారాయణ, వంశీ నాయక్, గంగాదేవి, స్పోర్ట్స్ విభాగ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శాప్ చైర్మన్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

వివేకా హత్య కేసులో సిబిఐ దూకుడు

- ఉదయ్ కుమార్‌రెడ్డిని అరెస్టు చేసిన అధికారులు
- గతంలో ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
- మరికొంత మందికి నోటీసులు ఇచ్చే సూచన

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు సంబంధించి సిబిఐ దూకుడు పెంచింది. శుక్రవారం ఉదయం గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డిని పులివెందులలో సిబిఐ అరెస్టు చేసిన సమాచారాన్ని ఉదయ్ కుమార్‌రెడ్డి తండ్రికి జయప్రకాష్‌రెడ్డి, న్యాయవాదికి తెలిపారు. తొలుత కడప కారాగారం అతిథి గృహంలో విచారించారు. అనంతరం హైదరాబాద్ సిబిఐ కోర్టుకు తరలించారు. జడ్జి అతనికి 14 రోజులు రిమాండ్ విధించారు. గతంలో ఉదయ్ కుమార్‌రెడ్డిని సిబిఐ అనేక మార్లు విచారించింది. సిబిఐ అధికారి రామ్‌సింగ్ తనను వేధిస్తున్నారని కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టులో పిటిషన్ కూడా వేశాడు. ఉదయ్ కుమార్ తండ్రి ప్రకాశ్‌రెడ్డి వివేకా గాయాలకు కుట్లువేసి కట్టు కట్టినట్టు సిట్ బృందం ప్రాథమిక విచారణలో వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రకాష్‌రెడ్డి దినేష్ నర్సింగ్ హోమ్, డాక్టర్ ఇసి.గంగిరెడ్డి ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్నారు. హత్య కేసులో నిందితుడు సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్‌కు సంబంధించి కౌంటర్లో ఉదయ్ కుమార్ పేరును సిబిఐ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కాల్ డేటా, గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా వివేక హత్య కేసులో ఉదయ్ కుమార్ పాత్రను తెలుసుకున్నట్లు సమాచారం. గతంలో ఉదయ్ కుమార్ కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి దగ్గర కొన్ని రోజులు వ్యక్తిగత కార్యదర్శిగా, అత్యంత సన్నిహితుడిగా ఉండేవాడు. ప్రస్తుతం వేముల మండలంలో మబ్బుచింతలపల్లెలో ఉన్న యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నాడు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ అధికారులను మార్చిన తర్వాత మొట్టమొదటిసారిగా సిబిఐ పులివెందులకు వచ్చి ఉదయ్ కుమార్‌ను అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు లోపల ఈ కేసును పూర్తి చేస్తారని తెలుస్తోంది. త్వరలో మరి కొంతమందికి సిబిఐ నోటీసులు జారీ చేసే సూచనలు ఉన్నట్టు సమాచారం. పులివెందులలో ఉదయ కుమార్ అరెస్టు కలవరం లేపుతోంది. వివేకా కేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చి త్వరలో హత్య కేసులో ప్రమేయం ఉన్న వారిని బయటపెట్టే అవకాశం వున్నట్లు తెలుస్తోంది.



ఉదయ్‌కుమార్‌రెడ్డి

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

అగ్ని మాపక వారోత్సవాల ప్రారంభంలో జిల్లా జడ్జి

ప్రజాశక్తి-కడప సిటీ

ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా జడ్జి సి.ఎస్. మూర్తి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ముందుగా ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం. భూపాల్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. రామ్‌ప్రకాష్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసిరెడ్డితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అగ్నిమాపక సేవలను కొనియాడారు. అగ్ని ప్రమాదాలేగాక ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అగ్నిమాపక శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని కితాబిచ్చారు. ప్రాంతీయ అగ్నిమాపక అధికారులు మాట్లాడుతూ అగ్నిమాపక సేవలు గురించి తన విలువైన సందేశాన్ని అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అగ్ని ప్రమాదాల్లో ముందుంటామని చెప్పారు. వారం రోజులపాటు పెట్రోల్ బంకులు, పాఠశాలలు, పరిశ్రమలు ,మొదలగు ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కడప అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు, మీడియా సోదరులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం స్థానిక తహశీల్దార్ నజీర్ అహ్మద్ ప్రారంభించారు. కార్యక్రమానికి తహశీల్దార్‌తోపాటు పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నారెడ్డి హాజరై మాట్లాడారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాలే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమర్థవంతంగా పనిచేస్తుందని చెప్పారు. అనంతరం అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను ప్రారంభించారు. **వేంపల్లె :** అగ్ని ప్రమాదాలపై ప్రజలు పూర్తిగా అవగాహన కల్గి ఉండాలని మాజీ జడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాష అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలను పురష్కరించుకొని శుక్రవారం స్థానిక అగ్ని మాపక కేంద్రంలో అగ్ని భద్రత అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి శివకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు వెంకట సుబ్బయ్య, హరిబాబు, మహమ్మద్ సాలార్, డ్రైవర్ ఆపరేటర్ చిన్న పెద్దయ్య, కానిస్టేబుల్స్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జడ్జి సి.ఎస్.మూర్తి, అగ్నిమాప శాఖాధికారులు



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

ఏడుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

- 22 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాలపై గట్టి నిఘా పెట్టి ఏడుగురు స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేశారని ఎస్‌పి అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న స్మగ్లర్లు తులసి, సతీష్, పారి, ఇమామ్ బాష, వలి, లక్ష్మయ్య, శ్రీనును అరెస్టు చేశారని తెలిపారు. వీరి నుంచి 22.400 కిలోల గంజాయి, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎఎస్‌పి తుషార డూడి, సిఐలు, ఎస్ఐలు, పోలీసులను అభినందించారు. గంజాయి అమ్మిన, కొన్నా, దాచి ఉంచినా, అక్రమ రవాణా చేసినా సహకరించినా అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ప్రజలు తెలియజేయాలని కోరారు. సమావేశంలో ఎఎస్‌పి తూషార డూడి, సిఐలు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లు

కడప-పులివెందుల రోడ్డులో ఉన్న పాత సంగట్పిల్లి క్రాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు స్మగ్లర్లను పెండ్లిమర్రి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారని ఎస్‌పి అన్బురాజన్ తెలిపారు. జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మగ్లర్ల నుంచి 23 ఎర్రచందనం దుంగలు, 2 వాహనాలు, సెల్‌ఫోన్లు, రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో వెంకటేష్, దినేష్, సాయి, రాజశేఖర్, రమణయ్య ఉన్నారని తెలిపారు. ప్రధాన స్మగ్లర్ వెంకటేష్ రెండు సంవత్సరాల నుంచి కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన బడా స్మగ్లర్స్‌తో చేతులు కలిపి అక్రమంగా దుంగలు టయోటా, ఇన్నోవా కారులో తలరించేవాడని చెప్పారు. టాస్క్‌ఫోర్స్ సిఐ నాగభూషణం, సిబ్బంది, రూరల్ సిఐ కె.అశోక్‌రెడ్డి, పెండ్లిమర్రి ఎస్ఐ రాజ రాజేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, స్మగ్లర్లను పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమావేశంలో ఎఎస్‌పి తుషార డూడి, సిఐ నాగభూషణం పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

లైఫ్ లైన్ ఆసుపత్రి డాక్టర్ రబ్బాని ఆధ్వర్యంలో 39వ డివిజన్‌లోని 300 కుటుంబాలకు రంజాన్ తోఫా శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం తోఫాలు పంపిణీ చేసేదని, వైసిపి తొలగించిందని పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కోరారు. చంద్రబాబును మళ్లి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిలానిబాష పాల్గొన్నారు.

నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



కడప: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు



బద్వేల్: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు

జిల్లా వ్యాప్తంగా ఘనంగా 132వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కడప

నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు జోహర్లు అర్పించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిఆర్‌ఒ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధులుగా జిల్లా రెవెన్యూ అధికారి తోపాటు కడప ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి, ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్ల ఈడి డాక్టర్ హెచ్. వెంకటసుబ్బయ్య, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఈడి, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి డాక్టర్ వి.బ్రహ్మయ్య, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఎస్ఎస్ఎ పిఒ అంబవరపు ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ నవభారత నిర్మాణంలో బి.ఆర్. అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొని యాడారు. ఈ సందర్భంగా దళిత పార్టీ నాయకులు సంగటి మనోహర్, రాయలసీమ ఎస్‌సి, ఎస్‌టి మానవహక్కుల వేదిక అధ్యక్షులు జీవి రమణ, బిసి నాయకులు అవ్వారు మల్లి కార్జున, రెడ్డెన్న, రఘునాథ, ఖాదర్ బాషా, ప్రతాప్ రెడ్డి అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్ర మానికి ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్..అంబేద్కర్ చిత్రపటానికి, కలెక్టరేట్ ఆవరణలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పలువురు దళిత నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత ఉద్యోగ సంఘాల నేతలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **యావత్ ప్రపంచానికే ఆదర్శనీయం : డిప్యూటీ సిఎం..** యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అంబేద్కర్ అని డిప్యూటీ సిఎం అంజా ద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జడ్‌పిటిసి రా మాంజులురెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో...** వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. **నగర కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో...** నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు **మల్లెం విజయభాస్కర్ ఆధ్వర్యంలో** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోర్ల శ్రీనివాసులు, నగర అధ్యక్షులు ఆనంద్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు **బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో** శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. **కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో** బార్ అధ్యక్షుడు జివి రాఘవరెడ్డి, కార్యదర్శి వైటి జాన్సన్ కెనడి, ఉపాధ్యక్షులు పి. ఎస్. బాలసుబ్రమణ్యం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. **చెన్నూరు :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానియ ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, కడప మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య (కల్యాణ్) అధ్యక్షతన శుక్రవారం చెన్నూరు గ్రామ పంచాయతీ పార్కులో నిర్వహించిన గ్రామసభలో బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు . అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధి సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **వేంపల్లె :** స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సేవలను కొని యాడారు. టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అంబేద్కర్‌చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రీ, వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు నాగన్న, పుల్లయ్య, కమతం రాజా, రాజశేఖర్, రఘు, టిడిపి నాయకులు వెంకటయ్య, ఈశ్వరయ్య, రవికుమార్, మహమ్మద్, డక్కా రమేష్, తెలంగాణ వలి, పాపిరెడ్డి, అల్లాభక్షు, శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ సుబ్బరాయుడు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** సమతా దళిత యునైటెడ్ కమిటీ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో జమ్మల మడుగులోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరిం టెండెంట్ రఫీక్‌పాషా, సమతాదళిత్ యునైటెడ్ కమిటీ ప్రధాన క్యాదర్శి పిచ్చికె. బాబు, రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, గ్రూప్ 1 రిటైర్డ్ ఆఫీసర్ నాగస్వరం నరసింహం, బిసి సంఘం నేత చంద్రమౌళి, సమతా దళిత్ యునైటెడ్ కమిటీ నాయకులు చిన్న గురప్ప, సంతోష్, బడెం సుందర్ రాజు, ఎంఎస్పి నాయకులు చిన్నయ్య, నరసింహులు, పుల్లన్న, నాగన్న, దస్తగిరి, సుబ్బయ్య, ఓబులేసు, సిపిఐ నాయకులు ప్రసాద్, సిపిఎం నాయకులు శివ నారాయణ, మానవతావాదుల సంఘం అధ్యక్షులు విజయకుమార్ సంతోష్, డివైఎఫ్ఐ నాయకులు శివకుమార్, ఎల్ఐసి యూనియన్ నాయకులు శ్రీధర్, ఆర్టీసీ యూనియన్ నాయకులు గురుస్వామి, చంద్ర పాల్గొన్నారు. ఎఫ్‌టిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, అజయ్‌కుమార్, పి. వెంకటసుబ్బయ్య అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు భూపేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళులర్పించారు. **జమ్మలమడుడు :** ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేవసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ వేల్పులర శివమ్మ, హస్తకళల చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, ముల్లా జానీ, బడిగింజల చంద్రమౌళి వైసిపి మైనార్టీ నాయకులు బేపారి షామీర్ అలీ, దళిత నాయకులు పాల్గొన్నారు. **కలసపాడు :** వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు సగిలి గురయ్య, కార్మికులు అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం మహిళ సమన్వయ కార్యకర్త , విజయమ్మ, జాకోబ్, వెంకటయ్య, రాజేంద్ర, సగిలి, చిరంజీవి, రమణ **పోరుమామిళ్ల టౌన్ :** ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఎన్. బైరవప్రసాద్, మానవహక్కుల సంఘం చైర్మన్ ముత్యాల ప్రసాదరావు, యువనాయకులు ఆదిత్యరెడ్డి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



జమ్మలమడుగు : నివాళులర్పిస్తున్న వివిధ ప్రజాసంఘాల నాయకులు

చాపాడు : ఎంపిపి టి. లక్షుమయ్య ఆధ్వర్యంలో ఎంపిడిఒ సభాభవనంలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభానీ, మండల వైద్యాధికారి రాజేష్ కుమార్, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, సీనియర్ అసిస్టెంట్ రామక్రిష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కర్ణా , వెంకట సుబ్బయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ముద్దనూరు :** మేజర్ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సరళ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు,మాజీ సర్పంచ్ చెంద్రాయుడు, కుడాలయ్య,రామాంజనేయులు, కత్తి రమణా, శ్రీనివాసులు, పెద్దన్న, ఓబులేసు, రామకృష్ణ, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **పెండ్లిమర్రి :** స్థానిక ఎంపిడిఒ భవన ప్రాంగణంలో జైభీమ్ సేవా సమితి ఆధ్వ ర్యంలో జడ్‌పి వైస్ చైర్మన్ పి. బాలయ్య, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ సుజాత, ప్రభుత్వ వైద్యాధికారి వినయ్ ప్రసాద్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజరాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయులు ఈశ్వర చారి, హౌసింగ్ ఎఇ ప్రేమ్ కుమార్, స్థానిక సర్పంచ్ నాగమల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుధాకర్ జై భీమ్ సేవా సమితి అధ్యక్షుడు పి. రాజు, దళిత నాయకులు సుబ్బరాయుడు, చినరాయుడు, కదిరయ్య, వెంకటసుబ్బయ్య, దేవ పుత్రుడు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** డివైఎఫ్ఐ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని మైదుకూరు రోడ్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వ సురేష్ రెడ్డి , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్, బ్లడ్ గ్రూప్ అధ్యక్షుడు మున్న,మున్సిపల్ కోశాధికారి విజయ్ కుమార్, పట్టణ డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముక్తియర్, నల్లబోతుల నాగరాజు, సుధాకర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, కుతుబుద్దీన్, తాటి శ్రీనివాస్ యాదవ్, సాన విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. **ఖాజీపేట :** మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి స్థానిక పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలోని అంబేద్కర్ కూడలి ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవానికి ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాలు పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు బొగ్గుల చంద్ర ఓబుల్‌రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి, నాగ నాదేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి, డిఎల్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **కాశినాయన :** మండల పరిధిలోని మిద్దెల దళితవాడలోని పాఠశాల ఆవరణంలో దళితులు పోలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన జయంతి వేడుకలు జరుపుకున్నారు దళిత వేదిక ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రమైన నరసాపురంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 132వ జయంతి వేడుకలు జరుపుకున్నారు కార్యక్రమంలో నాయకులు ఒ.యోహన్ చిన్నప్ప పాల్గొన్నారు **పులివెందుల రూరల్ :** వ్యవసాయ మార్కెట్ యార్డులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పులివెందుల పట్టణంలోని గరండాల్ వంక సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవి పూల మాల వేసి నివాళులర్పించారు. **ఒంటిమిట్ట :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఉన్న అంబద్కేర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కె. నరసయ్య ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పుల్లయ్య మునయ్య , సిపిఎం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, కార్మిక సంఘాలు, న్యాయవాదులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. **బద్వేలు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మదన విజయకుమార్, ఐటియు జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాసులు, కె.నాగేంద్రబాబు, జిల్లా కమిటీ సభ్యుడు ఇ. ఓబులేసు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ నాయకులు జి. నాగార్జున, ఎన్ బ్రహ్మయ్య, ఏ. మల్లికార్జున, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పొంగూరు నాగరాజు, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎం. గౌతమి, పట్టణ అధ్యక్షురాలు జి. అనంతమ్మ, పట్టణ నాయకురాళ్లు యు. బాలమ్మ, ఎస్. మస్తాన్ బీ, కెవిపిఎస్ పట్టణ నాయకులు ఎస్. రాయప్ప, ఎం. నరసింహులు, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు జి. సుబ్బరాయుడు, అర్చక వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు ఎస్. రవికుమార్, మున్సిపల్ యూనియన్ పట్టణ నాయకులు కె. శివకుమార్, డి. హరి, పి. శ్యాం ప్రవీణ్, జి. శ్రీనివాసులు, చర్మకారుల సంఘం పట్టణ నాయకులు జి. రాజగోపాల్, బిల్డింగ్ యూనియన్ నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీను పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : మండల పరిధిలోని బైపాస్ బుగ్గ రింగు రోడ్డు, చైతన్య స్కూల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జడ్‌పిటిసి నరేన్ రామాంజులురెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత రిజర్వేషన్ జాగృతి అంబేద్కర్ సంస్థ వ్యవస్థాపకులు కానగల సుబ్బరామయ్య, జ్యోతి చంద్ర శేఖర్, కానగల సుబ్బ శంకం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో, బాణా సంచా పేల్చుతూ కార్యక్రమం నిర్వహించారు. నంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అందరికీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్ర హాసరెడ్డి, మామిళ్ళ పల్లె నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, మేసా ప్రసాదు, మోతుకూరి సుబ్బారాయుడు, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు మల్లికార్జున యాదవ్, ఎంఆర్‌పిఎస్, దళిత ఎస్సీ నాయకులు పెద్ద సుబ్బారాయుడు, చిన్న సుబ్బారాయుడు, శ్రీనివాసులు,టక్కు మునెయ్య, వీఆర్వో వెంకట రమణ, వీఆర్ఏ సుబ్బయ్య, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, స్కూల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **కడప అర్బన్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎజిఆర్ఎల్ మార్కె కమిటీ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు బి.జయరాజ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎపి ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జై భీమ్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు బాబు మోజెస్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రవి కుమార్, వేణుగోపాల్, సి.వి.మరణ, భూగర్భ శాఖ డిడి గరుడయ్య, రామమూర్తి, డాక్టర్ శివా నాయక్, ఆర్.సుబ్బరాయుడు, ప్రొఫెసర్ దాము పాల్గొన్నారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి.చంద్రశేఖర్, జి.చంద్ర, నగర కార్యదర్శులు ఎ.రామమోహన్, ఎన్.వెంకటశివా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సూర్యసాయిప్రవీణ్‌చంద్ నివాళులర్పించారు. టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధులు ఆమూరి బాలదాసు, మన్నూరు అక్బర్, కొండా సుబ్బయ్య నివాళులర్పించారు. ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు సుంకేసుల బాదుల్లా విగ్రహానికి పూలమావలవేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజి, ప్రధాన కార్యదర్శి పగిడాల పెద్దన్న, ప్రచార కార్యదర్శి కుళాయప్ప, యూత్ నాయకులు పాల్గొన్నారు. ఎంఇఒ పాళెం నారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ, జిల్లా ప్రధాన కార్యద్శి పాలెం మహేష్ బాబు, దావుద్దీన్, ఏజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ నరసిహారావు, అబ్దుల్ ఘని, చంద్రశేఖర్, శివశంకర్, శివ వరప్రసాద్, గురు మోహన్, చెన్న కేశవులు, రంగనాయకులు, సూర్యకుమార్, సుబ్బారెడ్డి, వీరనారాయణ, కిరణ్ కుమార్, నాగేష్, ప్రభాకర్, స్వతంత్ర బాబు పాల్గొన్నారు. జిజిహెచ్ ఐపి బ్లాక్‌లో సూపరిటెండెంట్, ప్రిన్సిపల్ కేక్ కటింగ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ బాల నారాయణరెడ్డి, రిమ్స్ ఆప్కాస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రిమ్స్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. ఎపిటిఎఫ్-1938 జిల్లాశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రదానోపాధ్యాయులు కాశీ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖరరెడ్డి, కార్యదర్శులు ఈశ్వర్‌రెడ్డి, రమేష్‌బాబు, ఇమామ్ హుస్సేన్, శివ, గురవయ్య,జయామృత బాయ్, పవన్‌కుమార్, వెంకటరమణ, సుబ్బారెడ్డి, నాగేంద్ర, నాగరాజు, శివ శంకర్, హరిబాబు, రమణయ్య, బాబు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కడప :అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బండి సంపత్‌కుమార్



సికె దిన్నె : నివాళులర్పిస్తున్న జడ్‌పిటిసి, డిప్యూటీ మేయర్



పథకాల గురించి వివరిస్తున్న కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

పేదల పక్షపాతి సిఎం జగన్ : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని కడప ఎంపి అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇడుపులపాయిలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగన్‌కు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పట్టం కట్టాతారని చెప్పారు. వేంపల్లె మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇడుపులపాయి సర్పంచ్ చలపతి, జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రీ, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు కృష్ణ తేజ, దర్బార్, శ్రావణ్ కుమార్, గోపి, శంకరయ్య, పోతిరెడ్డి మహేష్, పుల్లయ్యతో పాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ మన్నే సత్యం ఆధ్వర్యంలో గడపగడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. **ఎర్రగుంట్ల :** ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రగుంట్ల వైసిపి కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్‌పై ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందుతున్నాయన్నారు. గృహ సారథులుగా నియమింపబడ్డ ప్రతి ఒక్కరూ కూడా ప్రతి కుటుంబాన్ని కలిసి ఆ కుటుంబానికి అందిన సంక్షేమ పథకాల గురించి వివరించి, వారి అభిప్రాయం మేరకు జగనన్న స్టిక్కర్ను ఆ ఇంటికి అతికించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్లను పిలవకపోవడం దీనికి నిదర్శనం అంటూ సమావేశానికి వచ్చిన వైసీపీ నా యకులే మాట్లాడుకోవడం అక్కడ చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రగుంట్ల వైసిపి కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్‌పై ఈ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్లను పిలవకపోవడం దీనికి నిదర్శనం అంటూ సమావేశానికి వచ్చిన వైసీపీ నాయకులే మాట్లాడుకోవడం అక్కడ చర్చనీయాంశంగా మారింది.

అతివేగం ప్రమాదకరం

కడప : అతివేగం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడుప రాదని ప్రముఖ సంఘ సేవకులు, ముస్లిం మైనార్టీ నాయకులు వి. ఎస్. రహమతుల్లా అన్నారు. శుక్రవారం కో-పరేటివ్ కాలనీలోని బిలాల్ మజీద్ వద్ద యువతకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని కరిముల్లా నిర్వహించారు. అతివేగంగా వాహనాలు నడపకూడదని అన్నారు. కార్యక్రమంలో షఫీ ఉల్లా ఖాన్, జహీర్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహార నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హనీఫ పేర్కొన్నారు. అయిష్మాన్ భారత్ ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎస్‌కెఎస్ సి డిగ్రీ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల బిపి, షుగర్, కేన్సర్, గుండె సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో రెండవ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, సిహెచ్‌ఒ క్రిష్ణమ్మ, హెచ్‌ఇ శోభారాణి, సూపర్‌వైజర్లు బి.ఎ. వరప్రసాద్, చంద్రకళ, సిహెచ్‌ఒలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాభావాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి - వల్లూరు

విద్యార్థులు ఉన్న సేబాభావాన్ని పెంపొందించడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ చాలా ఉపయోగపడతాయని ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ ఎం .వి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరితే విద్యార్థుల క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సేవాభావం కూడా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు

ప్రజాశక్తి- ఎర్రగుంట్ల

వైసిపి ప్రభుత్వం రాష్ట్రం అదోగతి పాలవుతోందని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిర్రాజు పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని రంగసాపురం, కర్చుగుంటపల్లి గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు భూపేష్‌రెడ్డికి పూలమాలలు వేసి, బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి దొంగ హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాన్ని అధోగతి వైసిపి ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. ప్రజలపై పన్నులతో విపరీతమైన దోపిడీకి తెరలేపిందని వాపోయారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మోహన్ రెడ్డి, మునిస్వామి నాయుడు, పవన్ కుమార్ రెడ్డి, మహేష్ రెడ్డి, రామ సుబ్బానాయుడు, సురేష్ నాయుడు, వరపుత్రుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి-ఖాజీపేట

స్థానిక సర్వర్‌ఖాన్‌పేట మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సర్వర్ ఖాన్ పేటకు చెందిన టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి కమలాపురం ఫరూక్ అహమద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, పిచ్చి నాయుడు, నంద్యాల సుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు. **లింగాల :** కడప పార్లమెంటు కార్యదర్శి సా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు మండల కేంద్రమైన లింగాలలో మసీదు వద్ద దాదాపు 100 మందికి పైగా ఏర్పాటు చేశారు కులమత భేదాలు లేకుండా అందరూ పాల్గొన్నారన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - పోరుమామిళ్ల



అచ్చెన్నాయుడును సత్కరిస్తున్న యనమల సుధాకర్

టిడిపి బలోపేతానికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని ఆయన స్వగృహంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అచ్చెన్నాయుడును శాలువతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిను గెలిపించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

రేపు 'గురుకులంలో ప్రవేశానికి పరీక్ష

ప్రజాశక్తి-వేంపల్లె

మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హరిత శుక్రవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు ఇటీవల ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలి పారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని నిర్దేశించిన పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటో, ప్యాడ్, బ్లూ లేక బ్లాక్ పెన్నులు తీసుకొని 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9000205989లో సంప్రదించాలన్నారు.

కొండపేట దళితవాడలో తాగునీటి సమస్య

కాలిపోయిన మోటార్-పట్టని సర్పంచ్, అధికారులు

ప్రజాశక్తి-కాశినాయన


మండల పరిధిలోని చెన్నవరం పంచాయతీ, కొండపేట దళితవాడలో తాగునీటి సమస్య నెలకొంది. మోటర్‌కు కాలిపోయి వారం రోజులు కావస్తున్నా సర్పంచ్ కానీ, అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితవాడలో సుమారు 120 కుటుంబాలు నివాసముంటున్నాయి. గ్రామంలో రెండు బోరు మోటార్లున్నాయి. ఒకటి ఎప్పటినుంచో పనిచేయడం లేదు. గ్రామస్తులకు దక్కయిన మరో మోటర్ వారం కిందట కాలి పోయింది. అప్పటి నుంచి గ్రామస్తులు తాగునీటిని నానా అవస్థలు పడుతున్నారు. అసలే వేసవి కావడంతో తాగునీటి సరఫరా అంతం తమాత్రమే ఉంది. అందులోనూ మోటర్ కాలిపోవడంతో వారం రోజులుగా దళితులు సమీపంలోని పొలాల్లోకి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న చెన్నవరం పంచాయతీ కార్యాల యానికి సైకిళ్లపై వెళ్లి తీసుకురావాల్సిన దుస్థితి నెలకొంది. ఇక పాడి పశువులకూ నీళ్లు పెట్టలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల్లో అధిక శాతం మంది కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పనులు మానుకుని నీళ్ల కోసం పడి గాపులు కాస్తున్నామని పలువురు దళితులు వాపోయారు. ఇప్పటికైనా సర్పంచ్, అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సైకిల్‌పై నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్తులు



కాలిపోయిన మోటర్‌బోరు



పట్టించుకునే నాథుడే లేడు.. వారం రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. పొద్దున లేస్తే పనికి పోవాలి. నీటి కోసం పనులు మానుకోవాల్సి వస్తుంది. మా దళితవాడ గురించి పట్టించుకునే నాథుడే లేడు. అధికారులైన స్పందించి మోటర్‌ను రిపేరు చేయించాలని గ్రామస్తుడు కె. వరప్రసాద్ కోరుతున్నారు.



అంగన్వాడీ కేంద్రానికి దారిలేదు.. అంగన్వాడీ కేంద్రానికి చిన్నపిల్లలకు వెళ్లేందుకు సరైన దారి లేదు. వర్షమొస్తే ఇబ్బందులు చెప్పలేం. 120 కుటుంబాలున్న దళితవాడకు నీటి సౌకర్యం కల్పించడంలో ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. సర్పంచ్ కూడా పట్టించుకోవడం లేదు. కనీసం మండలాధికారులైన స్పందించి తాగునీరు అందించాలని గ్రామస్తుడు జయన్న ఆవేదన వ్యక్తం చేశారు.